కథానాయకత్వం

సౌందర్యోపాసి

రఘు పెద్దయింటి బిడ్డ. ముద్దుగా పెరిగేడు చిన్నతనంలో ఏవస్తువు కోరినా వెంటనే అది అతనిచేతిలోకి వచ్చిందన్నమాటే పదేళ్ళ వయస్సువరకు అతనికి ప్రత్యేకముగా యియ్యబడిన పెట్టె ఒక్కసారి తెరిచిచూస్తే రంగురంగుల పక్షీ యీకలు, గాజుముక్కలు యింకా ఏవేవో అతనికళ్ళకు అందంగా కనపడేవన్నీ వుండేవి అంతన్నవయస్సులోనే తండ్రి ఆఫీసునుండి రాగానే, ఏమ్యూజియమ్‌లో ఏ 'లాట్'లో తీసుకు పొమ్మనేవాడు తండ్రికూడా బాలుని మనస్తత్వాన్ని గ్రహించి అతడు కోరినవస్తువు వెంటనే యిస్తూ ఎక్కడికి తీసుకొని వెళ్లమంటే అక్కడికి తీసుకొని పోతూ వుండేవాడు. రఘు యిటిదగ్గరే ఒక వుపాధ్యాయుని వద్ద చదువుకొనేవాడు ఉపాధ్యాయుణ్ణి 'తాజమహల్' మొదలగు సుందరమైన భవనము గురించి ఎంతైనా చెప్పమనేవాడు వెంటనే తండ్రిద్దకువచ్చి 'నాన్నగారూ, మనం తాజమహల్ చూడ్డానికి అగ్రా వెళ్ళాలండీ' అనేవాడు "వింతైన వస్తువులయందు వీడికింత ప్రేమ ఎలా పుదిరిందా!" అని ఆశ్చర్య పోయేవాడు రఘు తండ్రి

ఈ విధంగా రఘు జీవితం ముద్దుగా తడిహేళ్లు గడిచింది. కాలం ఒక్కరీతిగా పోదు రఘుకుటుంబానికి అకస్మాత్తుగా విపజ్వరంవచ్చి చనిపోయాడు ఇంటి యజమాని పెద్ద వుద్యోగంచేసి యింత సంపాదిస్తూ వుంటేనే ఆ సంపాదన కటం బముఖంగా నూరుకు సాగుతుందిగాని, ఆ యజమాని అకస్మాత్తుగా మృత్యువువాత పడ్డాడంటే మరిముందుకు కదలను కొందరి విషయంలో. రఘు తల్లి కమలమ్మకూడా చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకొని మేనత్తచేత పెంపబడి కడకు ఆమెను కూడా పోగొట్టుకొని అత్తయిల్లే పుట్టినిలుగా భావించుకోవలసిన సందర్భంలో ఆమె యీ కష్టకాలంలో ఎక్కడికి పోతుంది. భర్త వియోగం భరించలేక నూద్దుగా పెరిగిన రఘు ఏకాకిగా చేయడానికి ప్రాణం ఒప్పకా, భర్త బ్రతికున్న కాలంలో పొదుపుచేసిన రు 2000/- లు దగ్గరబంధు ఒకాయన వుంటే ఆయన చేతిలోపెట్టి, ఆయనవంచనే వుంటూ జీవచ్ఛవంలా కాలాన్ని దొర్లిస్తూంది

రఘుని ఆదుపాజ్ఞలలో వుంచేవారు ఎవరూ లేకపోయారు. విచ్చలవిడిగా తిరుగుతూ వేళకు యింటికి భోజనానికి రాక, తల్లిగాని ఆయింటి యజమానిగాని ఏమైనా అంటే తిరగబడుతూ, కేవలం పెంకితనంగా మారి తల్లిదుఃఖాన్ని ద్విగుణీకృతం చేశాడు రఘుతల్లి ఒకతోలా ఆ అత్త మూర్ఖుండపెట్టి "నాయనా నవంతరాయిగార్యయింటో వుండి కాలంగడుపుకుంటున్నాను. అల్లరిచిల్లరగా తిరుగుతే వారికి మాట తెచ్చినవాడ వవుతావు, నా మనస్సు కష్టపడుతుంది చదువు ఎలాగూ సాగలేదు" అని మందలించింది అవన్నీ చెవిటివానిముందుశంఖంవూదినట్లయ్యాయి రఘు ఒకరాత్రి చాల సేపటి వరకు యింటికిరాలేదు అతని తల్లికి కన్నుపొడుచుకున్నా నిద్రరానటంలేదు రఘు రాత్రి 12 గంటలు యింటికి చేరుకునే సరికి "నాయనా, యింతవరకూ, ఎక్కడున్నావమ్మా" అని ప్రేమపూర్వకంగా కమలమ్మ అడిగింది ఆమె ప్రేమవాక్కులు అతని నిర్లక్ష్యాన్ని మాటికి మారుపాధ్యాత గ్గించాయి అతనిలో యిమిడియున్న రహస్యం తల్లికి చెప్పకుండా వుండలేకపోయాడు

"అమ్మా నేను అల్లరి చిల్లరగా తిరగటంలేదు నాన్నగారు బ్రతికివున్న సమయంలో నన్నొకసారి మ్యూజియమ్ కి తీసుకొనివెళ్ళారు. అక్కడ ఒక బండి గిన్నె చూచాను అది 16 వ శతాబ్దములో చెయబడినదట, దానిమీద చెక్కబడిన లతలసౌందర్యం వర్ణించనలవి కాదు ఆ చిన్న వయస్సులోనే కోరితే నాన్నగారు అది మనకు లభించేవస్తువుగాదని చెప్పేరు. అప్పటినుండి నామనస్సు దానిమీదనే వుంది. కళ్లుమూసేసరికి ఆ గిన్నె కనబడుతూ వుంటుంది. ఎలాగైనా, న్యాయ అగిన్నెదొరికితేగాని, మనశ్శాంతిలేదు. ప్రతిదినము మ్యూజియమ్ కట్టేవరకూ వుండి నీలం చిక్కితే పట్టుపట్టడానికి చాలరోజులనుండి ప్రయత్నిస్తున్నాను సమయం ఎక్కడా దొరకటంలేదు అని చెప్పేసరికి కమలమ్మ శరీరం వణికింది. "నాయనా, అమూల్యమైన వస్తువును ప్రజలు చూచి ఆనందించేందుకు అక్కడ వుంచితే నీవు దానిని తస్కరిద్దామని ప్రయత్నించడం చాలా తప్పు అధికారులు శిక్షకుకూడా అర్హుడవవుతావు. నాయనా ఆపనిమాత్రం చెయ్యవద్దు" అని దీనాతిదీనపడికా చెప్పింది రఘు ప్రయత్నం మాత్రం మానలేదు. ప్రవర్తనలో మార్పు లేదు

ఒకదినం రఘు తల్లి యీ, యీతి బాధలనుండి శాశ్వతంగా తప్పించుకుంది ఆమెకి చిరకాలంనుండి గుండెనొప్పివుంది. కడకు అదే ప్రాణం లాగేసిందని యింటి వారన్నారు కాని కమలమ్మ మారిన పరిస్థితులనుచూసి దుఃఖంభరించలేక ఏడైనా సాహసకార్యం చేసిందేమో" అన్న సుస సుపలుకూడా వినవచ్చాయి. కమలమ్మ యిచ్చిన రెండు వేలూ ఖర్చు అయ్యాయని, ఆ యింటి యజమాని రఘుని యింటిలో నుండి పొమ్మన్నాడు. రఘు ప్రవర్తన సహించలేక ఏపని చేశాడని అందరూ సమాధానపడి యింటి యజమానిమీద ఎక్కువ నిందమోపిన వారెవరూలేరు రఘు ఏకాకిగా అయ్యాడు. యిక కాలాన్నంతేనూ, తన కోరిక తీరేటందుకు విని యోగిస్తున్నాడు. మ్యూజియమ్ సమస్తాతో స్నేహం సంపాదించాడు సమస్తా చేయవలసిన పనులు తనే చేస్తానని ముందుకు రావడంలో వారి స్నేహం మరింత బలీయమైంది. మ్యూజియమ్‌లో పగలంతావుండి వచ్చేవారికి వింత వస్తువులను చూపిస్తూ వాటిగురించి చరిత్ర సంబంధమైన విషయాలనుకూడా చెప్పేవాడు కేవలం యింతకాలంనుండి ఒకరు చెప్తూ వుండగా విన్న విషయాలే తిరిగి తను చెప్పడానికి సాహసించాడు. ఎంతో

శ్రీ నేమాని వీరభద్రరావు

మంది వస్తూ పోతూ వుంటారు మ్యూజియమ్‌కి రఘు తను ప్రేమించిన బండి గిన్నెగురించి ఎంతో చక్కగా బోధ పర్చేవాడు ఈ విధంగా రఘు వుంటూ, ఒకరాడు సాయంకాలం పదు గంటలకే మాయమయ్యేడు ఎక్కడికో పోయాడను కున్నాడు. సమస్తా కాని రఘు ఒక వీరువా సందున యిరికేసు చీకటిపడింది కాళాలు గట్టిగా బిగించి అందరు ఇళ్ళకు పోయారు రాత్రి కాపలా కాసేవాడు ప్రతిదినమువలెనే గిర్చయంగా వీధి కొట్టులో గాఢనిద్రపోతున్నాడు. రఘు పెట్టిగా వీరువా సందులోనుండి బయటికివచ్చి, యింటి పైభాగాన్ని ఆనుర్చబడిన గాజు కిటికీద్వారా వచ్చే వెల్తురు సహాయంతో తను ప్రేమించిన బండిగిన్నె రెండుచేతులతోను ఆదరంగా తీసుకొని సుండెకడుముకొని, ముద్దుపెట్టుకొనివూచలులేని కిటికీ తలుపుల గడియలు, లోపలినుండితీసి బయటపడ్డాడు పట్టుబడతానన్న భయం, అతన్ని దూరదేశం లాక్కునిపోయింది.

రఘు యౌవ్వనంలోవున్నాడు. కష్టపడి పనిచేస్తేగాని దినం గడవని పరిస్థితిలో పడాడు. ఫ్యాక్టరీలో పనికి ప్రవేశించాడు. ఒక చిన్నకొట్టు అద్దెకు తీశాడు బండి గిన్నెను ఒక పెట్టెలోవుంచి ప్రతిదినము ఒకసారి చూచి కన్నులపండువ చేసుకొనేవాడు రఘు తనపేరు "శ్యామసుందరుడని" మార్చేసుకున్నాడు రఘుని గుర్తుపట్టడమే కష్టం. ఫ్యాక్టరీ హాలీలలో ఒకనిగా జమ అయిపోయాడు. "ఒక స్త్రీయొక్క అవుసరం, నీకు బాగావుందినుపోనా" అని అతని పరిస్థితులు, శరీరం, మనస్సు, ఏకగ్రీవంగా తెలియబరుస్తున్నాయి

2

మ్యూజియమ్‌లో బండి గిన్నెపోయిన సంగతి అందరికీ తెలిసింది. అప్పటినున్న వుద్యోగస్తులలో ఒక్క మేనేజర్ని తప్ప మిగిలినవారందరిని పై అధికారులు పని నుండి తొలగించారు రఘుస్నేహితుడైన సమస్తా, వుద్యోగంపోయిన తరువాత భయపడే దేమున్నదని తనకు ఎవరిమీద అనుమానంవుందో, అందుకు కల హేతువులు విశద పర్చేడు రఘుపేరు పేపర్లో బడింది రూపురేఖలు వర్ణించబడ్డాయి రు. 1000/- లు బహుమాన మియ్యబడు పని కూడ, ప్రకటింపబడింది పదిరోజులు ఈవిషయం ఆనోటాఆనోటాపడి వ్యాపించి ఆవిధంగానే మరపుకు కూడా రానారంభించింది కాని పోలీసుద్యోగులుమాత్రం అన్వేషణ మానలేదు. చిక్కినశరీరం, మాసినబట్టలు, గుంటలుపడిన కళ్లు రఘుని ఎవరు గుర్తించగలరు అయినా వెయ్యి మంది కూలీలతో వుదయం పని లోనికి పోయి సాయంకాలం యింటికి చేరుకొనే రఘుని ఎవరు పట్టుకోగలరు. యీవిషయం రఘుకి తెలిసినా భయపడి ఎంతమాత్రం చలించలేదు

ఒక దినంరాత్రిరఘు యింటికివస్తూవుంటే ఒకస్త్రీని కలుసుకున్నాడు ఆమె దారి తప్పానని చెప్పి సహాయంగా రమ్మనమని రఘుని బ్రతిమాలింది. నూతన వ్యక్తిదగ్గర ఆమె కనబర్చేచనువు చూస్తే, ఆమె ప్రపంచంలో ఏమార్గాన పోతూందో గ్రహించడం రఘుకి ఎంతో కాలం పట్టలేదు ఏదో ఒకరినొకరు ఎరుక పర్చుకుంటూ నడవటంలో "నీకు వివాహమయిందా" అని ఆమె వేసిన ప్రశ్నవిని రఘుకి తన కోరిక తీరేలా గనిపించింది. రఘు "లేదు" అని ముక్తసరిగా సమాధానం యిచ్చేసరికి "యిక నేల, నీయిల్లే నాయిల్లు, నేను దారి తప్పనట్లే" అందామె పెద్దపెద్ద పట్నాలలో వుంపుడు గత్తెలు యీ విధంగా వుంటారని రఘు ఎప్పుడో విన్నది యిప్పుడు కళ్ళారాచూశాడు. అతని వయస్సు ఆలోచనను ముందుకు పోగనిచ్చింది కాదు. యిద్దరూ యింటికి పోయి హాయిగా పడుకున్నారు రఘు జీవితంలో నూతన అధ్యాయం ప్రారంభమయింది. రఘు తెచ్చిన డబ్బుఅంతా ఆమెకే యిస్తున్నాడు. ఆమెను ముద్దుగా మణీ అని పిలుస్తాడు తన పేరు మాత్రం శ్యామసుందరుడనే చెప్పేడు. మణి వచ్చిన రెండు దినాలు, రఘు బండిగిన్నె చూడ్డలేదు. బహుశా ఆమె గిన్నె చూసి తేసే ప్రశ్న పరంపరకు సమాధానం యివ్వలేక చూపలేదేమో! హృదయంకూడా సమర్పించిన శ్యామసుందరుడు తన పెట్టిలో ఏమున్నదో ఎందుకు చూపడన్న విషయం ఆమెలో ఎంతో యీర్ష్యను రగుల్కొలిపింది క్రొత్తమోజు యీ కాతగ్గలేదు కాబట్టి అతనిపెట్టిలో ఏముందో చూపిస్తేగాని భోజనం చెయ్యనని పంతం పట్టింది మణి రఘుకి కూడా ఆ గిన్నె చూడాలని తహతహగా వుంది. గిన్నెతీసి చూపించాడు ఆమెకు దాని సౌందర్యానికి ఆమె కూడా ముగ్ధురాలైంది. కాని రఘు మనస్సంతా దానిమీద కేంద్రీకరింపబడిన దన్న యీర్ష్యచేత నయితేనేమి దాని మూలంగా కష్టాలలో పడవలసి వచ్చునన్న భయంచేత నయితేనేమి ఎంతగణించినా యింకనూ టునివాళనం చేయవలయునని, సాధారణంగా వుంపుడుగత్తెకుండు స్వభావం చేతనైతేనేమి, ఆమెలో ఆ గిన్నె విక్రయింప జేయవలయు నన్న కోర్కె వుదయించింది

రఘు సంపాదించిన ధనమంతా యిష్టం వచ్చినట్లు ఖర్చుచేస్తూంది. పదిమంది చేతుల్లో నలగ వలసిన కర్మతనకు భగవంతుడు తప్పించినందుకు ధన్యజీవాలర్పిస్తూంది రఘు/దృష్టి తన మీద కేంద్రీకరింపబడివుంటేట్లు అనేక ప్రయత్నాలు చేస్తూంది. రఘు గిన్నె తీసినపుడు "మీకు మతిపోయిందా అంటూంటేది మణి రఘుకి యిటీవల వస్తు సౌందర్యం కన్నవస్తువులలోని సౌందర్యం కొన్ని పాస్టు హెచ్చా" అన్న సందేహం బయలుదేరింది. "మణీ లోకంలోని సుందరమైన వస్తువులలోని సౌందర్యం, వేరుపర్చి దానితో భగవంతుడు నిన్ను సృష్టించి వుండాలి" అనేవాడు మణి తన కోరిక యీడేరనున్నదని సంతోషిస్తూంటేది.

మణి శరీరారోగ్యం చెడింది మదనపల్లి వంటి ఆరోగ్యస్థలానికి పోతేగాని కుదరదని మిల్లు వైద్యుడు ఖచ్చితంగా చెప్పేశాడు మణి వచ్చిన దగ్గరనుండి యింటి ఖర్చులు అధికమయ్యాయి మదనపల్లి వెళ్లి వుండడానికి గల స్తోమతు రఘు దగ్గరలేదు. మణి గిన్నె విక్రయింప మని రఘుని బ్రతిమాలింది తన ప్రాణం పోయినా గిన్నె విక్రయింపనన్నాడు రఘు "ఛీ నీయడా, నాశరీరం అంతా పీల్చి యీనాడు ఆరోగ్యం విషయం గిన్నె విక్రయించడానికి పనుదీస్తున్నావా" అంది మణి ఆవాక్యాలు బాణాల్లా గ్రుచ్చుకున్నాయి రఘుకి గిన్నెను తనిని తీరాచూసి రాత్రి కటికి చీకట్లో మారుమూలవున్న వడ్డీ వ్యాపారస్తుని యింటికి వెళ్ళేడు రఘు అతడు లెఖలుచూసుకుంటున్నాడు రఘుని క్రీకంట చూసి విషయమేమని ప్రశ్నించాడు

రఘుకి తలతిరుగుతూవుంది. "దేశంలో అమూల్యమైన వస్తువు యిది. దీని నమ్మడానికి ముందుగానే నేను ప్రాణాల్ని విడుద్దామన్న నిశ్చయం నాకుంది కాని ఒక బలీయమైన పరిస్థితి నన్ను యీ విధంగా నీదగ్గరకు పంపింది దీనికి విలువ కట్టి ఎంత యివ్వగలవో చెప్పు" అన్నాడు రఘు గిన్నెచూడగానే వడ్డీ వ్యాపారస్తుని శరీరం వణికింది. మొన్న మొన్నటి వరకు దీనిగురించి పేపర్లలో వ్రాసి ఆందోళన చేశారో ఆగిన్నె అతనిముందు విక్రయింపబడుటకు సిద్ధంకావుంది ధనమే ప్రధానం గా గల వడ్డీ వ్యాపారస్తుని కఠినచిత్తం కూడా గిన్నె సౌందర్యం ముందు జోహారుచేసి దాన్నెదలె మెత్తగా మారింది.

"అబ్బాయీ, మన దేశస్తులం దరికి అమూల్యమైన వస్తువుయిది నాదగ్గరవున్నదని తెలిస్తే అధికారులం దన్ను నాశనం చేస్తారు. దీని విలువ కట్టి యియ్యగల సమర్థత నాకులేదు కాని ప్రస్తుతము యీధనముయొక్క అవుసరము ఎటువంటిదో చెప్తే దిని ఆలోచిస్తాను" అన్నాడు

"నాభార్య. కాదు నా అడ మనిషికి చాల జబ్బుగావుంది మదనపల్లి నివాసము వకు ఖర్చులు కావాలి"

"నీభార్య కాదా"

"కాదు చెరదీయబడిన స్త్రీ"

"నీకు అందమైన వస్తువులయందు ప్రీతి లేదా?"

"ఉన్నది కాని, ఆమె ప్రాణమో"

"ఆమాట నిజమే. ప్రాణముకన్న యీ తుచ్ఛ వస్తువులు శాశ్వతమా. కాని దీనిని దాచగలండులకు పూచీవహించి ఈ 500/- లు మాత్రము యియ్యగలను అదే గిన్నె ఖరీదని నీవు భావించి యింక దాని కొరకై నీవురాకూడదు. నాదగ్గర గిన్నెవున్నదని యితరులకు నీవు తెలియబుచ్చకూడదు అన్నాడు వర్తకుడు.

రఘు పిచ్చివానివలె చూస్తున్నాడు. మనస్సుకి అతనికి వాదన జరుగుతూంది.

"పాపం నన్ను నమ్మి శరీరంకూడా ధారపోసిన మణికి ఆరోగ్యం విషమైధనం సమకూర్చడం న్యాయి" అన్నాడతను.

"వెర్రిముఖమా, వుంపుడుగత్తె ప్రేమకు లోతు నీకు తెలియలేదు. మృగము ఎండమావుల్నిచూసి నీరని భ్రమసినట్లుంది, నీ పరువన ఆమె సౌందర్యం శాశ్వతమా యీ అనారోగ్యంలో ఆమె కురూపిగా మారుతుంది భారతదేశం అంతా పూర్వపు లలితకళనుచూసి మురియవలసిన వస్తువును చేతులారా అమ్ముజాపే సౌందర్యోపాసకుడవా" అని గట్టిగా ప్రశ్నించింది.

"నా దగ్గర కాకపోతే, వ్యాపారస్తుని వద్ద వుంటుంది. వస్తువుకు మార్పువారు గదా" అన్నాడతను.

"ఎంత అమాయకుడవు వ్యాపారస్తుని మాయలు నీకెమెరుక అతని మాటలలోని చమత్కృతి గ్రహించనేలేదా. యితర దేశీయులెవరో విశేష ధనానికి, రహస్యంగా అమ్ముతాడు. అతనికి ధనమే ప్రధానముగాని సౌందర్యోపాసనతో పని లేదు. దానిని ధరించే సమర్థత లేకపోతే యథాస్థానంలోవుంచి దిదృక్షువుల కళ్లకు, ఆనందాన్నిచేకూర్చు కాని హృదయహీనుడగు యీవర్తకునికిమాత్రం గిన్నెనువప్పగించకు "అని మనస్సు తుదిమాటగాచెప్పింది

"ఏ మబ్బాయీ, ఆలోచనలో పడ్డావన్నాడు వ్యాపారి

"దాని విలువ నాకు ముట్టటంలేదు. గిన్నె పట్టుకుపోతాను" అని గిన్నె తీసుకొని చీకటిలో అదృశ్యమయ్యాడు రఘు వ్యాపారి అతని, నివాసమెక్కడో అడగటం మరచినందుకు చాలా విచారించాడు

3

రఘు యింటికివచ్చాడు. గిన్నె విక్రయించనందుకు మణి అతన్ని దూషించింది వజ్రహృదయం డంది దుర్బలమైన శరీరంతో, గుంటలుపడిన కళ్లలోనుండి తీక్ష్ణమైన దృష్టులు నిడిగించి దుర్భాషలాడుతూంటే, కురూపత్వం మూర్తీభవించి, తన సౌందర్యోపాసనమీద దాడికి బయలుదేరిందా" అనిపించిం దకనికి. మణి ఆఖరి విషబాణం ప్రయోగిద్దామని "గిన్నె నీ దగ్గర వుందని రిపోర్టుచేసి నిన్ను ఖైదులో వేయించిగాని నేను ప్రాణం విడువనంది

"దుర్మార్గురాలా, నీ నిజరూపంతో యిప్పటికైనా, బయటబడ్డావు. కృతనిశ్చయం నాలో లేదని నీవు ఎన్నో పన్నుగడలు పన్నుతున్నావు గిన్నెను వర్తకుని దగ్గరకు అమ్ముటకై తీసుకెళ్లి సగంభాగం నీచుదుగా అయ్యాను. నీ వంటిదానికి సహాయపడి పూర్తిగా నీచునిక్రింద మారుతాను నీవు నన్ను అధికారులచేత పట్టించకముందే గిన్నెను యథాస్థానంలో వుంచివస్తాను, అప్పుడు నీ దెదటింపులకు బలికే వుండను" అన్నాడు రఘు.

"గిన్నెను యథాస్థానంలో వుంచి యింక తిరిగి రానక్కరలేదు, నీ వంటి కృతఘ్నునికి ఎంతమాత్రం నా శరీరం అధీనంలో వుంచలేను," అంది మణి.

"నన్ను బ్రతికించి నీవు బయట పడ్డావు," అని రఘు గిన్నెతో స్వస్థలానికి బయలుదేరాడు.

మ్యూజియం యజమానిస్వగృహంలో కూర్చొని పేపరు చదువుకుంటున్నాడు. రఘు ఆయనముందు గిన్నెనుంచాడు.

"ఎవరునీవు" అన్నాడు యజమాని.

"ప్రభూ, కేవలం మమకారంచేత యీ అమూల్య వస్తువును దొంగిలించి, ధరించలేక తిరిగి తీసుకొనివచ్చాను క్షమించాలి" అన్నాడు రఘు ఏ వున్నతభావాలు యజమానికి వుదయించేయోగాని "ఎప్పుడో ఒకప్పుడు అది నా దగ్గరకు వచ్చి తీరుతుందన్న నమ్మకం నాకు లేకపోలేదు" అని మాత్రం అనగల్గి రఘుని మారు ప్రశ్నించక పొమ్మన్నాడు రఘు తాను ప్రేమించిన వస్తువు యథాస్థానంలోవుందన్న తృప్తితో జీవితం గడపేస్తున్నాడు కాని యజమాని తనను ఎందుకు శిక్షించకుండా పొమ్మన్నాడో యింకా అర్థంకాలేదతనికి

అమెరికా హేవీ వెయిట్ బాక్సర్ ఇజార్డ్ చార్లెస్; నీకు ఇటీవల పి సేల్ మెమోరియల్ మెడ్డను బహుమతి పొందారు.

మార్చి 4 వ తేదీన న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూను పత్రిక యేర్పాటు చేసిన విద్యార్థి సమావేశానికి న్యూయార్కు చేరిన మధ్యప్రాచ్య ఆగ్నేయాసియా విద్యార్థి బృందం



అమెరికాలో కొలంబియానదిమీద నిర్మించిన హైడ్రో ఎలెక్ట్రిక్ ఆనకట్ట



అత్యుత్కృష్ట విశ్వవిద్యాలయంలోని విమానశిక్షణ తరగతులకు సప్లయిచేసిన క్రొత్త విమానాలు

సముద్రుడు కొండ

(11-వ పేజి తరువాయి)

"ఇలా పందెంవేసి వచ్చాడు" అని చెప్పింది. అప్పుడు వాళ్లనాన్న "మీ రిద్దరూ కూడ సమానమైన గొప్పవాళ్లే అవుతారులే" అని చెప్పాడు. తరువాత సాగరబాలుడికి తన పెంపుడు లేళ్లని, చిలకల్ని, బొమ్మల్ని ఆ రాతుసుడు సంపాదించిన ముత్యాల రత్నాల రాసుల్ని అన్నింటిని చూపించింది కళాకన్యక. అక్కడ ఝోజూఎన్నో ఆటలాడుకుంటుండేవారు వాళ్ళందరూ!

ఒక రోజున వీళ్లంతా ఆసరస్సు ఒడ్డుని ఆడుకుంటూంటే "మనం ఇల్లాంటి సరస్సు అయిపోతే బాగుండదా?" అని వాళ్లకి తోచింది. వెంటనే వాళ్ళందరూ గబగబా వాళ్ళనాన్నదగ్గరకువెళ్లి "మాకో పెద్దసముద్రము అయిపోవాలని ఉంది" అన్నారు అంటే వాళ్ళనాన్న "నేనొకమంత్రం ఉపదేశిస్తాను." అని చెప్పి ఓమంత్రం ఉపదేశించాడు. వీళ్ళందరూ అది జపిస్తూ ఆ సరస్సులో మునిగేటప్పటికి ఒకపెద్ద సముద్రంగా మారిపోయి ఇదివరకు సాగరబాలుడు. మునిగిపోయిన సరస్సులోనే తేలారు. వాళ్ల నాన్న వాళ్లతోటికూడా వచ్చేసి అక్కడే తపస్సు చేసుకుంటూ ఉండిపోయాడు. వాళ్లు మాత్రం అతివేగంగా అలా ప్రవహిస్తూ ఎంతదూరిమో వెళ్ళిపోయారు. అక్కడే ఉన్నారుకాదూ ఈ హిమకుమారుడు వాళ్లూనూ. సాగరబాలుడుహిమకుమారుడితో తన కథంతా చెప్పి "నువ్వెలా కొండవయావు?" అని అడిగాడు. హిమకుమారుడు తన కథంతా చెప్పాడు. కొన్నాళ్లిలా ఉండేటప్పటికి "వాడికంటె నేను పెద్దవాణ్ణి కదా, వాడంత ఎత్తుగా ఉంటే నేనింత కిందగా ఉండడమేమిటి?" అనుకుని పైకి పొంగిపోవడం మొదలెట్టాడు సాగరబాలుడు. అప్పుడు దేశాలన్నీ మునిగిపోయాయి. పాపం, వాళ్లందరూ సముద్రాన్ని తిట్టుకుంటూండేవారు. అప్పుడు కళాకన్యక తండ్రివచ్చి "నువ్విలా పొంగిపోతూంటే దేశాలన్నీమునిగిపోతున్నాయి. చూశావా? మీ రిద్దరూ గొప్పవాళ్లే" అని చెప్పి వెళ్లిపోయాడు. అప్పటినుంచీ సాగరబాలుడు పొంగడం మానేశాడు కాని "వాడంత ఎత్తుగా ఉండడమేమి'టని తనకెరటాలతో పడగొట్టెయ్యబోయాడు సాగరబాలుడు. అప్పుడు హిమకుమారుడికి చాలా కోపంవచ్చి దేశానికి ఉత్తరంగా చాలాదూరం వెళ్ళి అక్కడే ఉండిపోయాడు

అయినా సాగరబాలుడు ఆ కోపం మరచిపోక ఏ చిన్న కొండ ఉన్నా తన కెరటాలతో అలా కొట్టుతూంటాడు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty St., G. T. Madras.